రాగం :    తాళం :    గానం :

రచన : గిడుగు రాజేశ్వర రావు    సంగీతం : కె. రామాచారి

# 19. ఎప్పటికప్పుడు

ప॥ ఎప్పటి కప్పుడు ఏదోపనితో తీరిక చిక్కని పెద్దల్లారా
చిట్టీ పొట్టి పాపల కోసం చిట్టెడు ప్రేమను పంచండి ॥ ఎప్పటి ॥

చ॥1 గల గల సాగే వాగులం గణగణ మ్రోగే గంటలం
విహాయసంలో మబ్బుల మాటున మెరిసే తళతళ మెరుపులం ॥ ఎప్పటి ॥

చ॥2 అల్లరి కొంచెం చేస్తే చేస్తాం ఆటల పాటల కోటలం
యక్ష ప్రశ్నలను వేస్తే వేస్తాం ఎదిగీ ఎదగని పిల్లలం
ముసి ముసి నవ్వుల మూటలం వసివాడని చిరుమల్లెలం
విశాల భారతి కనుకొలకులలో వెలిగే ఆశాజ్యోతులం ॥ ఎప్పటి ॥